# బంగారిగడ్డలో ఘనంగా కాటమయ్య బోనాలు

**ప్రజాపక్షం/చండూరు :** మండల పరిధిలోని బంగారిగడ్డ గ్రామంలో సోమవారం గౌడ కులస్తులు కాటమయ్య బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున కాటమయ్యకు బోనాలతో తరలివెళ్లి నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ కంఠమహేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బొడ్డు ముత్తయ్య , దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి పల్లె శంకరయ్యగౌడ్ , కోశాధికారి పల్లె నర్సింహ్మా, పల్లె వెంకన్న , పల్లె యాదయ్య, సుంకరి యాదయ్య, సుంకరి చెన్నయ్య, బోయపల్లి శివలింగయ్య, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 14 జనవరి, 2025 | పేజీలు : 6


# ఘనంగా భోగి వేడుకలు



**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** ముచ్చటగా మూడు రోజుల పాటు జరిగే సంక్రాంతి సంబురాలు అంబరాన్నంటాయి. హరిదాసుల కీర్తనలు, డుడూ బసవన్నల విన్యాసం, రంగు రంగుల రంగవల్లులతో పల్లెల నుండి పట్టణాలు నూతన శోభను సంతరించుకున్నాయి. సోమవారం తొలి రోజు భోగి వేడుకలను సూర్యాపేట జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. జిల్లాలో పల్లెల నుండి పట్టణాల వరకు తెల్లవారుజామున 4గంటల నుండే పాత సామాగ్రితో భోగిమంటలు వేసి చెడు వీడి మంచి జరగాలని భగవంతున్ని వేడుకున్నారు. భోగి మంటల వద్ద డిజే సౌండ్ సిస్టమ్‌లతో ఆడ, మగ, పెద్ద, చిన్న తేడా లేకుండా ఆటపాటలతో సందడి చేశారు. ఆడ పడుచులు తమ ఇంటి ఆవరణంలో రంగు రంగుల రంగవల్లులను వేసి గొబ్బెమ్మలను అలంకరించి పెట్టారు. చిన్నారులకు భోగిపళ్ళతో స్నానాలను చేయించారు. పిండి వంటలతో పాటు భోగికి ప్రత్యేకమైన శనగల పులగం (పాయసం) వండి దేవతలకు నైవేద్యంగా పెట్టారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీ గోదాశ్రీనివాసుని కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహించిన కళ్యాణానికి మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణా రెడ్డి దంపతులు హాజరై స్వామి వారికి ముత్యాల తలంబరాలు, పట్టువస్త్రాలు సమర్పించా రు. ప్రజలు పెద్ద ఎత్తు న దేవాలయాలను దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం చిన్నారులు రంగు రంగుల పతంగులను ఎగురవేసి సంబురాలు జరుపుకున్నారు.









# యువత క్రీడల్లో రాణించాలి

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న క్రికెట్ ప్రీమియం టోర్నమెంట్ ఒకటవ వార్డు క్రీడాకారులకు బిజెపి మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ టీ షర్ట్స్ స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడారంగాలలో రాణించాలన్నారు. చండూరు మున్సిపాలిటీలోని క్రీడాకారులకు అన్ని వేళలా అన్ని విధాలుగా తోడ్పాడు నందిస్తానని అన్నారు.

# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేత



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సతీమణి బత్తుల మాధవి హాజరై మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు ఆమె బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గాయం రజిత, ఉపేందర్‌రెడ్డి, అప్పనబోయిన వెంకటమ్మ, వెంకటయ్య, జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, నక్క ఆశాలు, వెంకటయ్య, కారంపూడి రవి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని చిల్లాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించగా డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవిలు హాజరై మాట్లాడారు. సంస్కృతి సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ ప్రతీక అని ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు వారు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాకునూరి బసవయ్యగౌడ్, పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, నాయకులు సజ్జల నరసింహారెడ్డి, అనుముల శ్రీను, డీలర్ శ్రీను, వెంకన్న, నాగయ్య, నాగరాజు, కనకయ్య, లక్ష్మీనారాయణ, సుధాకర్, మచ్చ సైదులు, బూర సైదులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి ముగ్గుల పోటీలు



**ప్రజాపక్షం/చండూరు :** మండల పరిధిలోని గొల్లగూడెంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళామనులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలలో పల్లపు మహేశ్వరి మొదటి బహుమతి, ద్వితియ బహుమతిని సాపిడి వాణి, తృతియ బహుమతిని నారగోని శైలజ గెలుపొందారు. విజేతలకు యువజన కాంగ్రెస్ మండల నాయకులు పంతంగి గిరిగౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీల నిర్వాహకులు బోయిని రాఘవరాజు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** మండల కేంద్రంతో పాటు ప్రతీ గ్రామంలో సంక్రాంతి పండుగను ప్రజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ముగ్గులపోటీలు, ఆటలపోటీలతో గ్రామ గ్రామాన సందడి నెలకొంది. చిర్రగూడూరు గ్రామంలో ఎడ్లపందాలు, డి.రాపాక, జానకిపురం గ్రామాల్లో సంక్రాంతి సంభరాలు మిన్నంటాయి. గ్రామ గ్రామాల్లో యువత ఆటలపోటీలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదర్శ యూత్ వీరమళ్ల సంపత్ ఆధ్వర్యంలో సోవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలుగా నిలిచిన మహిళలకు దాత ఎర్ర శేఖర్ గౌడ్ బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో కూనూరు కృష్ణ, ఎర్ర శేఖర్‌గౌడ్, బోయపల్లి గణేష్, వీరమల్ల సత్యనారాయణ, వీరమల్ల నరసింహాగౌడ్, మోటె నరేష్, వీరమల్ల శివగౌడ్, అజయ్, గణేష్, లింగస్వామి, ప్రకాశ్, రజిత, భరతరాజు, జ్యోతి, సురేఖా, శ్రీదేవి, చందన, భార్గవి తదితరులు పాల్గొన్నారు.





## దుప్పట్ల పంపిణీ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ సమీపంలో ఉన్న అనాథలు, వికలాంగులు, వృద్ధులకు జిల్లా కేంద్రానికి చెందిన రాచకొండ భిక్షమయ్య గౌడ్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు రాచకొండ ప్రభాకర్ గౌడ్ సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి తీవ్రంగా ఉండడంతో వారు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి దుప్పట్లు అందజేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాలని కోరారు. దీక్షిత, శ్రీనివాస్ ఉన్నారు.

## గోదారంగనాధుల కల్యాణ వేడుకలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ధనుర్మాస వేడుకల్లో భాగంగా రైల్వేకాలనీ శ్రీసాయి దత్త ఆశ్రమం అష్ట లక్ష్మీ మందిరంలో సోమవారం కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోదారంగనాధుల విగ్రహాలను పూలతో అలంకరించి ఊరేగింపు చేపట్టారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి మహిళలు తరలి వచ్చి తిరుప్పావై పారాయణ చేశారు. అనంతరం రేగట్టి విక్రమ్ సుకన్య దంపతులు భక్తులకు అన్నప్రసాదాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జానకిరాముడు, శ్రీనివాస్‌బాబు, విక్రమ్, పద్మ, సీత, భవాని, కల్యాణి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## స్వాములకు అల్పాహారం, అన్నదానం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని పులిమేడు ఆశ్రమం ప్రధాన గురుస్వామి దేశిడి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో శబరిమల అయ్యప్పస్వామి దర్శనయాత్రకు వెళ్తున్న శబరి ఎక్స్‌ప్రెస్‌లో అయప్ప మాలధారణ స్వాములకు, రైలు ప్రయాణీకులకు అల్పాహారం, మహా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశిడి శేఖర్‌రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా తాము శబరియాత్ర చేస్తున్నామని, స్వాములకు అన్నదానం, వస్త్రదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గోదాల జానకిరాంరెడ్డి, గొట్టిముక్కల లక్ష్మ ణ్, దేశిడి కిశోర్‌రెడ్డి, రంగారావు, శ్రీనివాస్, తాళ్ల వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడివ్డ, రామారావు, రాజా, శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఓరుగంటి శివ, సైదిరెడ్డి, యాదిరెడ్డి, రమేష్‌గౌడ్, కొండలు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## మంద జగన్నాథం మృతి బాధాకరం

**ప్రజాపక్షం/డిండి:** నాగర్ కర్నూల్ మాజీ ఎంపి మంద జగన్నాథం మృతి బాధాకరం అని సోమవారం డిండి పట్టణ కేంద్రంలో డిండి మండల ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో మంద జగన్నాథం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన ఎంతో కృషి చేశారని, దేశ, రాష్ట్ర రాజకీయాలలో మచ్చలేని మాదిగ బిడ్డగా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. మాదిగ జాతికి ఆయన ఎనలేని కృషి చేశారని కొనియాడారు. అణగారిన వర్గాల ప్రజల కోసం పార్లమెంట్లో పలుమార్లు పేద ప్రజల పక్షాన కృషి చేసి తన గళాన్ని వినిపించారని ఆయన మరణం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తీరని లోటు అని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముదిగొండ ఎల్లేష్, మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు కాంపల్లి హుస్సేన్, నియోజవర్గ మాదిగ జర్నలిస్టుల ఫోరం కన్వీనర్ ముడి శ్రీను, జర్నలిస్టుల ఫోరం డిండి మండల అధ్యక్షులు లింగమయ్య, ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు బాలయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



## చెన్నకేశవస్వామి గోదాదేవి కల్యాణానికి పట్టువస్త్రాల సమర్పణ



**ప్రజాపక్షం/ రామన్నపేట:** పట్టణ కేంద్రంలోని శ్రీ చెన్నకేశవస్వామి గోదాదేవి కల్యాణానికి హరిహర పుత్ర అయ్యప్పస్వామి ఆలయ కమిటీ చైర్మన్ బైరబోయిన లక్ష్మ ణ్ చెన్నకేశ్వరస్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో రామిని రమేష్, జెల్లా వెంకటేశం, పల్లపు రవి, కోట సుధాకర్, బైరబోయిన రమేష్, గంజి నరేందర్, సంతోష్, సైదులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్వామివారి కల్యాణానికి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ముక్కాముల దుర్గయ్య కవితయాదవ్ పట్టువస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లవణం ఉపేందర్, కొంపెల్లి విజయానందం, విష్ణు పాల్గొన్నారు.

## రావుల దిబ్బయ్యకు ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన రావుల దిబ్బయ్య అనే గీత కార్మికుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కేజీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు ద్వారా విషయం తెలుసుకున్న కౌండిన్న అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్ట్ సభ్యులు వెంటనే కుటుంబానికి మంజూరు చేసిన రూ.10వేల ఆర్థిక సహాయాన్ని కానా స్థానిక ప్రతినిధి బల్గూరి వెంకన్న, చౌగాని సీతారాములు చేతుల మీదుగా బాధితుడు రావుల దిబ్బయ్యకు సోమవారం అందచేశారు. కార్యక్రమంలో దోర్నెపల్లి లింగయ్య, ఈదయ్య, అయిల వెంకన్న, పోతునూరి శంకర్, రావుల రామకృష్ణ తదితరులు ఉన్నారు.





## అనాథల జీవితంలో సరికొత్త కాంతులు

**ప్రజాపక్షం/ రామన్నపేట:** భోగి పండుగ సందర్భంగా అమ్మనాన్న అనాథశ్రమంలోని 600 మంది మతి స్థిమితం లేని అనాథల జీవితంలో సరికొత్త కాంతులు రావాలని, ఆయురారోగ్యాలతో జీవితం గడపాలని కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పూస బాలకిషన్ సోమవారం అనాథ ఆశ్రమ పుణ్య క్షేత్రంలోని లింగ మహేశ్వరస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వయంగా అనాథలతో గడిపి వాళ్లతో కూర్చొని భోగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మనాన్నల అనాథ ఆశ్రమం లింగమహేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనుల నిర్మాణంలో బాగంగా దాతృత్వం చాటుకున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి మండలం కనుముక్కుల గ్రామానికి చెందిన దేవరపల్లి మోహన్ రెడ్డి గుండెపోటుతో అకాల మరణం చెందడంతో తోటి పూర్వ విద్యార్థులు 1996/97 బ్యాచ్ మిత్రులు సోమవారం అంత్యక్రియలకు హాజరై ఫ్యామిలీకి ప్రగాఢ సానుభూతి తెలిపి పేదరికంలో ఉన్న కుటుంబానికి స్పందించి రూ.1.26 లక్షలను జమ చేసి, ఆడపిల్లల పేరు మీద ఫిక్డ్స్ డిపాజిట్ చేశారు. కనుముకుల గ్రామం లో ఆ పత్రాలను తన భార్య దేవరపల్లి రోజాకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో వల్లందాస్ రవీంద్ర, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, ఏ.భాస్కర్ రెడ్డి, కేసారం సుధాకర్ రెడ్డి, పోరెడ్డి మల్లారెడ్డి, లింగారెడ్డి, మధుసూదన్ రెడ్డి, నర్సిరెడ్డి, కొండల్ రెడ్డి, దయానంద్, క్రిష్ణ, శేఖర్ రెడ్డి, ధనుంజయ్, అరవింద్, బాలరాజు పాల్గొన్నారు.





## ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని లావూడితండా ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం శ్రీనివాస్‌నగర్‌లోని కేఎస్ఏ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లావూడి తండా ఉద్యోగులు గ్రామంలోని పాఠశాల అభివృద్ధికి చేయూతన్విడం, కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం, పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్లు నిర్మించడంలో అధికారులతో సమన్వయం చేసుకున్నారు. కార్యక్రమంలో లావూడితండా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జగన్, ప్రధాన కార్యదర్శి కోట వరలక్ష్మీ, డాక్టర్ బాలాజీ, ఎల్ఐసీ ఆఫీసర్ చందు, ఏఎస్ఐ విజయకాంత్, లింగరాజు, గోవింద్, సైదానాయక్, నాగేందర్‌బాబు, రాజా, భగవాన్‌నాయక్, భూపతి, చీను తదితరులు పాల్గొన్నారు.

## రైతుబీమా చెక్కు అందజేత



**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** మండలంలోని కోటమర్తి గ్రామంలో ఇటీవల మరణించిన యువ రైతు చల్ల సోమేశ్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వంచే మంజూరైన రైతు జీవిత బీమా చెక్కును సోమవారం భోగి రోజున తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చేతుల మీదుగా సోమేశ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండదండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చిత్తలూరి సోమయ్య గౌడ్, జిల్లా నాయకులు పాశం సత్యనారాయణ, సింగిల్విండో డైరెక్టర్ వేముల భిక్షం గౌడ్, మాజీ సర్పంచ్ చిప్పలపెల్లి బాలు, సీనియర్ నాయకులు గూడ శ్రీనివాస్ గౌడ్, తోట వెంకన్న, శీల వెంకన్న, చంద్రమౌళి, చిప్పలపల్లి గిరిబాబు, ముద్రబోయిన లచ్చయ్య, లింగయ్య, మందుల బిక్షం, మందుల యాదగిరి, సోమనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుర్రం శ్రీశైలంకు నివాళులు



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రంలోని ఇంద్రనగర్ కాలనీలో గుర్రం శ్రీశైలం (వెంకయ్య మనుమడు) అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి మృతికి సంతాపం తెలుపుతూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ ఎంపీటీసీ దిగోజు నరసింహాచారి, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేష్, పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, నాగం లక్ష్మారెడ్డి, నాయకులు బొంత అంజయ్య, ఎద్దు వెంకన్న, డబ్బేటి రాములు, యాస వెనటేశ్వర్ రెడ్డి, నాగం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండలంలోని రాయపల్లి గ్రామానికి చెందిన దేవనబోయిన శ్రీను రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ.15000 ఆర్థిక సాయం అందజేశారు.



## ఎంఎల్ఎకు భోగి శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/ రామన్నపేట:** భోగి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఆయన నివాసంలో రామన్నపేట మాజీ ఎంపీపీ పూస బాలమణిబాలనరసింహ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశం, వెలకుర్తి అవినాష్‌లు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని బండకొత్తపల్లి గ్రామానికి చెందిన బుర్ర నర్సయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. సోమవారం నర్సయ్య కుటుంబ సభ్యులకు మాజీ ఎంపిపి దేప కృష్ణారెడ్డి ఆదేశానుసారం ఆలేరు యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గద్వాల ఉపేందర్ ఆధ్వర్యంలో రూ. 5వేలు ఆర్థిక సాయంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపదలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి నా వంతుగా సహాయ సహకార్థాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదవ సంఘం సభ్యులకు డోళ్లు అందజేత



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో సోమవారం యాదవ సంఘం సభ్యులకు ఆలేరు ఎంఎల్ఏ బీర్ల అయిలయ్య ఆదేశానుసారం యాదవ సంఘం సభ్యులకు కాంగ్రెస్ నాయకులు పొడిశెట్టి వెంకన్న లక్ష్మి లు డోలులు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో యాదవ సంఘం పెద్ద గొల్ల మాధిరబోయిన శ్రీనివాస్, యాదగిరి, మల్లయ్య, నర్సయ్య, నాగమల్లు, యాదయ్య, శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు యాదగిరి, భాస్కర్, రమేష్, మొగిలయ్య, ఉపేందర్, నర్సయ్య, దుర్గయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గంగుల వెంకట రాజిరెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పండుగను అందరు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. మండలంలోని రైతులు, నిరుపేదలు, వ్యవసాయ కూలీ కుటుంబాల్లో ఈ పండుగ కొత్త వెలుగులు తెస్తుందన్నారు. స్వేచ్ఛ, సౌభాగ్యాలతో సంతోషంగా పండుగ సంబురాలు చేసుకోవాలన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలను మరవొద్దు



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** మన సంస్కృతి,సాంప్రదాయాలను మరువకుండా ప్రతి ఒక్కరు పండుగలను జరుపుకోవాలని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. భోగి పండుగ సందర్భంగా పట్టణంలోని మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి నివాసం వద్ద. సోమవారం భోగి మంటలు వేసి ఉత్సాహంగా భోగి పండుగ వేడుకల ను నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటికి చేరిన పంటలతో తమ వ్యవసాయానికి ఆధారమైన గో సంతతి తో కలిసి.ప్రకృతి తో మమేకమై.. కలిసి జరుపుకునే పండుగ సంక్రాంతి అని భోగి రోజు పాత వస్తువులతో మంటలు వేయడం అంటేమనలోని అహాన్ని భోగి మంటల్లో కాల్చివేసి స్వచ్ఛంగా ఉండటమే ధర్మమన్నారు. మన సంస్కృతి,సాంప్రదాయాలను మరువకుండా ముఖ్యంగా యువత పెద్ద ఎత్తున పండుగలు, చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున రెడ్డి,మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస రెడ్డి, శ్యాంసుందర్, శ్రీపాద కృష్ణమాచారి, చింతపల్లి రాజిరెడ్డి, దేప వినోబరెడ్డి,బండ మధుసూదన్ రెడ్డి,నిరసనమెట్ల నాగార్జున,రేగట్ట మహేందర్ రెడ్డి, కమ్మంపాటి శేఖర్ సిరిగిరి సురేష్ రెడ్డి,బీపంగి కిరణ్, వివేక్ నరసింహ శ్రీనివాస్ తపాల్గొన్నారు.

# ఇంద్రధనస్సు తలపించేలా రంగవల్లులు



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** సంక్రాంతి పండుగ వస్తోందంటే చాలు పల్లెటూళ్లలో పండుగ వాతావరణం మొదలవుతుంది. ఈ పండుగ వేళ పట్టణాల్లో ఉండే వారంతా సొంతూళ్లకు బయలుదేరుతారు. అయితే సంక్రాంతికే ఎందుకని ఎక్కువగా సొంతూరికి బయలుదేరతారు.. అందుకు గల కారణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం,జ్యోతిష్యశాస్త్రం, తెలుగు పంచాంగం ప్రకారం, సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి సంచారం చేసిన సమయంలోనే మకర సంక్రాంతి పండుగ ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జనవరి 14వ తేదీన మకర సంక్రాంతి పండుగ వచ్చింది:సాధారణంగా సంక్రాతి ప్రతి ఏటా జనవరి 14వ తేదీ జరుగుతుంది. కానీ కొన్ని ప్రత్యేకమైన సందర్భాల్లో మాత్రమే జనవరి 15వ తేదీన జరుపుకుంటారు.ప్రతి పండుగకూ ఓ ప్రత్యేకత ఉంటుంది. రంగవల్లికల పండుగ సంక్రాంతిని తెలుగు రాష్ట్రాల్లోనూ ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. భోగి మంటలు, రంగవల్లులు, గొబ్బెమ్మలు, గోపూజలు ఇలా మూడు రోజులకు ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ఈ వేళ ప్రతి రైతు ఇంట్లో కొత్త బియ్యం ఉంటాయి. ఆరుగాలం శ్రమించిన పంట ఇంటికి చేరటంతో దానధర్మాలు సైతం అధికంగానే చేస్తారు. మహాభారత కాలం నుంచే దీనిని జరుపుకుంటున్నట్లు పురాణాలు స్పష్టం చేస్తున్నాయి.

# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సోమవారం పాత నేరేడుచర్ల యూత్ ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. రక్తదాన ప్రాణదానంతో సమానం అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని రక్షిస్తుందన్నారు. శిబిరంలో సేకరించిన రక్తాన్ని తలసెమియా వ్యాధితో బాధపడే చిన్నారులకు ఈ రక్తాన్ని అందజేయనున్నట్లు క్యాంపు ఆర్గనైజర్ దేవిరెడ్డి నాగిరెడ్డి తెలిపారు. 54 మంది రక్తదానం చేశారు. దొండపాటి అప్పిరెడ్డి, కోణతం చిన్నఅప్పిరెడ్డి, సంకరమద్ది సత్యనారాయణ రెడ్డి, నాగిరెడ్డి, జనచైతన్య ట్రస్టు అధ్యక్షులు పారసాయి, సభ్యులు శివ, రమేష్ పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ ప్రతీకలు ముగ్గుల పోటీలు



**ప్రజాపక్షం/మునగాల:** సంక్రాంతి పండుగ ప్రతీక ముగ్గుల పోటీలని మునగాల సిఐ రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో లకుమారపు రత్నమాల జ్ఞాపకార్థం అమ్మనాన్న పౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రాళ్లబావి సెంటర్‌లో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లకుమారవపు రత్నమాల పౌండర్ ఎల్‌వి ప్రసాద్, శాఖమూడి అప్పారావు, లకుమారపు నాగరాజు, స్వర్ణలత, విజయ, శ్వేత, లక్ష్మణ్, విజయ్, వినయ్, అఖిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాల్లో రాణించాలి

**ప్రజాపక్షం/చింతలపాలెం:** యువత అన్ని రంగాల్లో ముందుండాలని , ప్రతి ఒక్కరు యువత చెడ వ్యసనాలకు బానిస కాకుండా వ్యాయమం చేయాలని చింతలపాలెం ఎస్ఐ నర్ర అంతిరెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రంలో రెడ్డి పరివార్ చింతలపాలెం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, స్లో బైక్ రైడింగ్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. దాతల సహకారంతో ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలి

**ప్రజాపక్షం/కోదాడ:** సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి పండుగ అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని 34వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ గంధం యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్యేయమన్నారు. పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు పెట్టి మహిళలు అందరికి బహుమతులు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మహబూబ్‌జానీ, ఏర్నేనిబాబు, కందుల కోటేశ్వరరావు, ఏపూరి రాజు, చింతబాబుమాదిగ, కాంపాటి శ్రీను, గుండెపంగు రమేష్, పార్వతి పాల్గొన్నారు.

## తెలుగు లోగిళ్లలో భోగి



**ప్రజాపక్షం/నందికొండ:** తెలుగు వారికి పెద్ద పండుగల్లో మకర సంక్రాంతి ఒకటి. మూడు రోజులు సంప్రదాయబద్ధంగా సంక్రాంతి పండుగను తెలుగు వారు ఘనంగా నిర్వహిస్తారు. నందికొండ మున్సిపాలిటీలోని స్థానిక హీల్ కాలనీలో తొలి రోజు భోగి పండుగ సందర్భంగా కాలనీల్లో కాంతలు కొలువు తీరి ఇంటి ముంగిట సిరులు చెందే రంగు రంగుల రంగవల్లులతో ముగ్గులు వేయడంతో పండగ ప్రారంభమయింది .దీంతో సోమవారం తెల్లవారు జామున భోగి మంటలతో పండుగ సంబరాలు మొదలయ్యాయి.

## సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలి

**ప్రజాపక్షం/మునగాల:** పల్లెల్లో ప్రజలు ఐక్యంగా ఉండి సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సిపిఎం, డివైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహ్ములగూడెం మరవీరుల జ్ఞాపకార్థం ముద్రించిన 2025 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. సెల్ ఫోన్లు, టీవిలు వచ్చిన గ్రామాల్లో సోషల్ మీడియ ద్వారా ప్రజల మధ్య వైశమ్యాలను కొంత మంది సృష్టిస్తున్నారని చెప్పారు. నేటి తరం అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కోట గోపి, సోమపంగు నర్సయ్య, సత్యనారాయణ, కొండారెడ్డి, స్వరూప, శేఖర్, సోమయ్య పాల్గొన్నారు.



# పల్లెల్లో, పట్టణాల్లో సంక్రాంతి సందడి

**-కోడి పందాలు, పేకాట కోసం అంధ్రాకు పందెం రాయుళ్లు**
**-రంగవల్లులు, గొబ్బెమ్మలు, భోగిపళ్ళతో ముంగిళ్ళ అలంకరణ**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఎప్పుడెప్పుడా అంటూ ఎదురుచూసిన సంక్రాంతి పండుగ రానే వచ్చింది. పల్లెలు, పట్టణాలలో సంక్రాంతి సందడి మొదలైంది. మూడు రోజులు పాటు సంక్రాంతి పండగ జరగనుండగా, మొదటిరోజు పండుగను పల్లెలు, పట్టణాలలోని ప్రజలు ఆహ్లాదంగా ప్రారంభించారు. ఇండ్లను సుందరంగా అలంకరించి, రంగవల్లులతో ముంగిళ్ళను తీర్చిదిద్ది, గొబ్బెమ్మలు, భోగిపళ్ళతో అతి సుందరంగా ముస్తాబు చేశారు. అర్థరాత్రి వరకు కేరింతల కొట్టిన చిన్నారులు తెల్లవారుజామున భోగిమంటలతో పండుగ జోష్ ను తీసుకువచ్చారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా పట్టణాలలోని ప్రధాన రహదారులన్నీ గత మూడు రోజుల నుండి రద్దీగా మారాయి. వస్త్ర దుకాణాలు, చెప్పుల షాపులు, ఫ్యాన్సీ స్టోర్లు ఇలా ప్రతి షాపు ముందు ప్రజలు తండోపతండాలుగా ఉండడంతో వ్యాపారుల్లో కూడా సంతోషం వెల్లివెరిసింది. భోగి పండుగ నాడు పట్టణాలు బోసిపోయాయి.



**సంక్రాంతికి ముస్తాబైన ఆంధ్రాసరిహద్దు గ్రామాలు...**

మూడు రోజుల పాటు సంక్రాంతి పండుగ జరగనుండగా ఆంధ్రాలోని తెలంగాణ సరిహద్దు గ్రామాలు కోడిపందాలకు ముస్తాబైనాయి. తెలంగాణ సరిహద్దు ప్రాంతాలైన సీతానగరం, రాఘవాపురం, చింతంపల్లి, చాట్రాయి, తిరువూరు ప్రాంతంలోని కాకర్ల తదితర గ్రామాలలో కోడి పందెం బిరులు సిద్ధమవ్వడంతో పందెం రాయుళ్ళంతా ఆంధ్రకు పయనమయ్యారు. పోలీసులు సరిహద్దు ప్రాంతాలలో పటిష్ట నిఘా ఏర్పాటు చేసిన పందెం రాయుళ్లు మాత్రం తెలంగాణలో మాయమై ఆంధ్రాలో ప్రత్యక్షమయ్యారు. మొదటి రోజు జరిగిన సంక్రాంతి సంబరాలలో భారీగా కోడి పందాలు, పేకాట, ఎరుపు, నలుపు ఇతరత్రా ఆటలు బహిరంగంగానే సాగాయి. వేల సంఖ్యలో కోడిపుంజులు మృత్యువాత పడ్డాయి. పందెం రాయుళ్లలో కొందరు జేబులు నింపుకోగా మరికొందరు జేబులు ఖాళీ చేసుకుని రేపటి రోజు కోసం తిరిగి తమ స్వగ్రామాలకు పయనమయ్యారు.


# జోరుగా కోడి పందెలు..!

**చేతులు మారుతున్న కోట్ల రూపాయలు**



**ప్రజాపక్షం/మణుగూరు రూరల్:** ఉభయ గోదావరి జిల్లాల్లో కోడిపందేలు జోరుగా కొన సాగుతున్నాయి. ఎక్కడికక్కడ బరులు సిద్ధం చేసి నిర్వాహకులు పందేలు నిర్వహిస్తున్నారు. దీంతో కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయి. పందేల్లో సాధారణ ప్రజలతో పాటు ప్రముఖులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. ఇక పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ తమిళనాడు, కర్ణాటక నుంచి కూడా చాలామంది ఆసక్తితో కోడిపందేల కోసమే గోదావరి జిల్లాలకు రావడం విశేషం. రంగవల్లులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, హరిదాసులు, భోగిమంటలు, పిండివంటల సమ్మేళనమే సంక్రాంతికి పండగ చిహ్నాలు. అయితే సంక్రాంతి పండుగ సందర్భంగా కోళ్ల పందాలతో పల్లెలు కళకళలాడుతు సంతోషకర వాతావరణం నెల కొని ఉంటుంది. కోడి పందేల సరదాల కోసం నగరాలన్నీ పల్లెల వైపు పరుగులు తీస్తుంటాయి. భారతీయులందరు సంక్రాంతి పండుగ వేళ, పల్లె ప్రాంతాలు పిల్లా పాపలతో కళకళలాడుతు కనిపిస్తుంటాయి. ఈ నేపథ్యంలో కోడిపందాదేలలో పందెం రాయుళ్లు కోళ్లకు కత్తులు కట్టి ఇరువురు పందెం రాయుళ్ళు కోళ్లను బరిలో దింపుతారు. అప్పుడు మొదలవుతుంది రెండు కోళ్ళు ఒకదానికి ఒకటి ఎదురెదురు కొట్టుకుంటుంటే రక్తాలు కారుతూ రెండిట్లో ఒకటి సొమ్మసిల్లి రక్తస్రావంతో నేలకొరిగిపోవడంతో వికృత చేష్టలతో పందెం రాయుళ్లు ఆనందోత్సాహాలు జరుపుకుంటూ లక్షల డబ్బులు చేతులు మార్చుకోవడం అక్కడ ఆనవాయితీ. జీవహింస చేయరాదు అని రాష్ట్ర ప్రభుత్వం కోళ్లకు కత్తులు కట్టుకోకుండా పందెం ఆడుకోవడానికి అనుమతిలిస్తే కొంత మంది రాజకీయ ప్రముఖులు అధికారులకు డబ్బుల ఎర చూపి బాహాటంగానే కోళ్ల పందాలు ఆడడం ఆనవాయితీగా సాగుతోంది. ఏదేమైనాఆనందాలు, సిరి సంపదలతో దేశ ప్రజలు, పల్లెలు సుభిక్షంగా ఉండాలని కోరుకుందాం.

## ఘనంగా గోదాదేవి కల్యాణం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో పలు గ్రామాల్లో ధనుర్మాసం సందర్భంగా గోదాదేవి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. మండలంలోని మండ్రాజుపల్లి గ్రామంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ప్రత్యక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు బొర్రా కృష్ణ, తుమ్మ ఉపేందర్, నెల్లూరు రంగనాయకమ్మ, గుండు వేంకన్న భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంక్రాంతి ముగ్గుల పోటీలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని కాకర్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సంక్రాంతి పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీని నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో గ్రామానికి చెందిన 70 మంది మహిళలు పాల్గొన్నారు. ఫస్ట్ ప్రైజ్ నగదు పారితోషికం రూ. 3,116 పి.హారిక గెల్చుకోగా సెకండ్ ప్రైజ్ ఎస్. రేఖ రూ. 2,116, థర్డ్ ప్రైజ్ రూ. 1,116 జి. ధనలక్ష్మి దక్కించుకున్నారు. ప్రత్యేక బహుమతికి ఎంపికైన శిరీషకు రూ. 600 విలువగల చీరను నిర్వాహకులు బహుకరించారు. విజేతలతో పాటుగా ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందించారు. ముగ్గుల పోటీకి న్యాయనిర్ణేతలుగా ఉపాధ్యాయిని లక్ష్మి , గ్రామ ఉపసర్పంచ్ పువ్వాళ్ల మమత, నిర్మల వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర నాయకురాలు మాచర్ల భారతి పాల్గొన్నారు. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం సత్తుపల్లి కస్తూరిరామ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ చావా సత్యప్రసాద్, డాక్టర్ కొప్పుల తులసి చేతుల మీదుగా నిర్వాహకులు జరిపించారు. కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, ఐద్వా మండల కమిటీ సభ్యులు వేపులపాటి పుష్పావతి, బండి సత్యవతి, ఆంగోతు చిట్టెమ్మ, లక్ష్మి , రేఖ, వెన్నెల, వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, రైతుసంఘం జిల్లా నాయకులు రావుల రాజబాబు, వేపులపాటి కుమారస్వామి, బండి వేలాద్రి పాల్గొన్నారు.

## ప్రజాపక్షం క్యాలెండర్ ఆవిష్కరణ




**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** లక్ష్మీ దేవిపల్లి పోలీస్‌స్టేషన్ నందు సోమవారం ప్రజాపక్షం 2025 నూతన క్యాలెండర్‌ను ఎస్సై రమణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్జలు చైతన్యవంతం చేస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతూ ప్రభుత్వానికి ప్రజలకు మ ధ్య వారధిగా ప్రజాపక్షం పనిచేస్తుందని అన్నారు. నేటి సమాజంలో జరుగుతున్న అవినీతిని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న పత్రిక సేవలు వెలకట్టలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపక్షం రిపోర్టర్ చంద్రగిరి ప్రసాదరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏన్కూరులో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**-కూచిపూడి నాట్యం చేసి అబ్బురపరిచిన యోగ్యశ్రీ**





**ప్రజాపక్షం/ఏన్కూరు:** మండల కేంద్రమైన ఏన్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఏన్కూరుకు చెందిన వారాహి బాల భగవద్గీత సేవా వాహిని కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతిని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు, విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మౌనిక హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖమ్మం పట్టణానికి చెందిన యోజ్ఞశ్రీ కూచిపూడి నాట్యం చేసి చూపరులను ఆకట్టుకుంది. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి, రెండు, మూడు డ్రాయింగ్‌లో అత్యంత కనబరిచిన వారికి కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాంబాబు శర్మ, రంగాచార్యులు, కిషక్షర్ కుమారాచార్యులు, కిరణ్ కుమారాచార్యులు, కమిటీ సభ్యులు బేతుమల్ల నరసింహారావు, శివ, వైదేహి, చైతన్య, పూర్ణచంద్రరావు, తమ్మన మురళి, ఆవుల నరసయ్య, అరుణ, మంగతాయారు, శివలీల, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణమాదిగ సదస్సును జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/ఏన్కూరు:** ఈ నెల16న జరిగే మందా కృష్ణమాదిగ సదస్సును జయప్రదం చేయాలని ఏన్కూరు ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు యంగల నరేష్‌మాదిగ అన్నారు. ఏన్కూరు మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యంగల నరేష్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుతో ఎస్సీలోని 59 ఉపకులాలకు సమన్యాయం జరగాలని ఆయన కోరారు. ఎస్సీ వర్గీకరణను రాష్ట్రంలో పటిష్టంగా అమలుపరచుకునేందుకు ప్రజా ఉద్యమనేత, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణమాదిగ ఈ నెల16న ఏన్కూరులోని సాయి ఠాగూర్ ఫంక్షన్ హాల్‌లో జరిగే ఖమ్మం జిల్లా ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరవుతారని అన్నారు. ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ, బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, ఎంఎస్‌పి మండల అధ్యక్షుడు దామెర్ల వీరయ్య మాదిగ, మాజీ మండల అధ్యక్షుడు దామెర్ల వీరయ్య మాదిగ, మాజీ మండల అధ్యక్షులు పూర్ణకంటి నాగరాజు మాదిగ, నాయకులు పిల్లలమర్రి రాంబాబు మాదిగ, మంగళపూడి రాజ్‌కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదాదేవి కల్యాణ మహోత్సవం



**ప్రజాపక్షం/ఏన్కూరు:** మండల పరిధిలోని గార్లవొడ్డు గ్రామంలో స్వయంభు వెలిసిన లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో గోదాదేవి కళ్యాణ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నుండే అర్చకులు అమ్మవారి కళ్యాణం సందర్భంగా అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి కళ్యాణం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని కళ్యాణాన్ని తిలకించారు. వచ్చిన భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఖమ్మం పట్టణానికి చెందిన భక్తులు పసుపులేటి విజయ్, సుమన్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. విజయ్ సుమన్ గార్లవొడ్డు ఆలయానికి రూ.40వేలు విలువ గల స్వామి వారి కళ్యాణ పీట తయారు చేయించి ఆలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వేణుగోపాల చార్యులు, నాగరాజచార్యులు, కిరణ్ కుమారాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తా

**- అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం భట్టి**

ప్రజాపక్షం/ మధిర : మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తానని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సోమవారం మధిర మండలంలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. మధిర మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో ఎంజిఎన్‌ఆర్‌జిఎస్ కింద రూ.18లక్షలతో చేపడుతున్న అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా సిరిపురం గ్రామంలో ఎంజిఆర్‌జిఎస్ నిధులు రూ.18లక్షలతో నిర్మించనున్న సిసిరోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం సిరిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ. 5కోట్లు నిధులు మంజూరు చేసిన సందర్భంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో భట్టికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. మధిరను తెలంగాణలో రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. ముందుగా డిప్యూటీసిఎం భట్టికి ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం మధిరలో ప్రముఖ వైద్యులు, రిటైర్డ్ డిఎం



హెచ్‌ఓ డాక్టర్ కొండలరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎకెఆర్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌ను, హాస్పటల్‌లోని మదర్‌థెరిసా విగ్రహాన్ని డిప్యూటీ సిఎం భట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు హాస్పటల్ ఏర్పాటు చేయటం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వివిధశాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ సంక్రాంతి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

**-కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని**



ప్రజాపక్షం/భద్రాచలం : ఈ సంక్రాంతి పర్వదినం అందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా ఆకాంక్షిస్తూ పండుగ శుభా కాంక్షలు తెలిపారు. ప్రజలకు ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం నిండిన జీవితందక్కాలని, పండుగను కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసికట్టుగా సంతోషాన్ని పంచుకోవాలని అన్నారు. రైతులు, కార్మిక సంక్షేమం, విద్య, వైద్యం అభివృద్ధి వంటి అంశాల్లో నియోజకవర్గం ముందడుగు వేయడంలో నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. పండుగ వేళ ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా ప్రభుత్వ శాఖల అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# బౌద్ధ క్షేత్రం వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలి



ప్రజాపక్షం/నేలకొండపల్లి : దక్షిణ భారతదేశంలో కెల్లా అతి పెద్ద బౌద్ధ క్షేత్రం వద్ద కనిస సౌకర్యాలు కల్పించాలి అని బౌద్ధ భిక్షువు బంతేజి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బౌద్ధ క్షేత్రం వద్ద బుద్ధ పౌర్ణమి సందర్భంగా బుద్ధ ప్రవచనాలను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బౌద్ధ క్షేత్రం వద్ద కనిస సౌకర్యాలు త్రాగు నీరు, మరుగుదొడ్లు సౌకర్యాలను కల్పించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బౌద్ధ క్షేత్రం పై ప్రత్యేక నిధులు తో అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్ ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పెద్దపాక వెంకట్, బిఎస్ ఐ మండలం నాయకులు పగిడికత్తుల ఈదయ్య, బొడ్డు బాబురావు, వెంకన్న, నవీన్, వేంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదవారి సొంతింటి కల నెరవేరుతుంది..

**ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటి**



ప్రజాపక్షం/కూసుమంచి : రాష్ట్రంలో ప్రతి పేదవారి సొంతింటి కలను ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పోగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో రాష్ట్రంలోనే మొట్ట మొదటిగా నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ఇంటిని ఖమ్మం ఎంపి రామసహాయం రఘురామ్ రెడ్డి, ఖమ్మం అడిషనల్ కలెక్టర్ శ్రీజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈనెల 26 నుంచి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించనుందని, 72 గజాల్లో 400 ఎస్ఎఫ్ టి లో ఇందిరమ్మ నమూనా ఇంటిని రూ.5లక్షల వ్యయంతో రాజకీయ పార్టీలు, కులాలు మతాలకతీతంగా రాష్ట్రంలో పేదవాడు అయితే చాలని, పేదవారి సొంతింటి కలను ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డివో, హౌసింగ్ శాఖ, వివిధ శాఖ అధికారులు, పొంగులేటి వ్యక్తిగత సహాయకుడు తుంబూరు దయాకర్ రెడ్డి, జిల్లా నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి,మాజీ ఎంపిపిలు బానోత్ శ్రీనివాస్ నాయక్, రామసహాయం వెంకట్ రెడ్డి, జూకూరు గోపాల్ రావు, మాజీ ప్రజా ప్రతినిధులు మాదాసు ఉపేందర్ రావు, చాట్ల పరుశురాం, నాయకులు మహమ్మద్ ఆఫీస్ ఉద్దీన్, జొన్నలగడ్డ రవి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భోగభాగ్యాల భోగి

**- రంగవల్లులతో మురుస్తున్న వాకిళ్లు**
**- వీధుల్లో గంగిరెద్దుల విన్యాసాలు**



ప్రజాపక్షం/భద్రాచలం : భోగ భాగ్యాల భోగిని సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లో జరుపుకునే అతిపెద్ద పండుగ సంక్రాంతి. నాలుగు రోజుల పండుగగా జరుపుకునే ఈ పండుగలో మొదటి రోజు భోగి పండుగ ఉంటుంది. ఈ సందర్భంగా తెల్లవారుఝామునే లేచి పెద్ద ఎత్తున భోగి మంటలు వేశారు. ఈ భోగిమంటల వెనుక ఆరోగ్య ప్రయోజనాలు కూడా దాగుండటంతో ప్రజలు జిల్లా వ్యాప్తంగా ఈ పండుగను ఆచరించారు. గంగిరెద్దుల విన్యాసాలు వీధుల్లో కళను నింపాయి. వ్యవసాయ పనులు ముగించుకుని రైతులంతా ఇళ్ల వద్ద ఉండే సమయంలో ఈ పండుగ రావడంతో ప్రతీ ఇంట్లోనూ పండుగ వాతావరణం కనిపించింది. దూర ప్రాంతాల నుండి అంతా స్వగ్రామాలకు చేరుకుని పండుగ సంబరాల్లో మునిగితేలారు. ఈ పండుగలో భాగంగా ప్రతీ వాకిలి రంగవల్లులతో అంతంగా తయారు తయారైంది. రంగురంగుల ముగ్గులు వేసి వాటిలో గొబ్బెమ్మలు, రేగుపండ్లతో పాటు కూరగాయలు, నవధాన్యాలు పెట్టారు. వీధుల్లో తీరిగే కోళ్లు వేసిన ముగ్గుల్లో పెట్టిన ధాన్యాలు, రేగిపండ్లు తింటుంటే పిల్లలు కేరింతలు కొట్టారు. తెల్లవారు ఝామునే లేచి తలారా స్నానాలు ఆచరించి ఇష్టదైవానికి, పెద్దలకు దండాలు పెట్టుకుని పండుగ పనుల్లో అంతా బిజిబిజీగా గడిపారు. పిల్లల కేరింతలు, చుట్టాల కబుర్లు, ఇరుగు పొరుగు పలుకరింపులు, ఇచ్చిపుచ్చుకునే పిండి వంటలతో భోగి పండుగ జిల్లాలో ఘనంగా జరిగింది. నేడు జరిగే సంక్రాంతి వేడుకను అత్యంత వైభవంగా జరుపుకునేందుకు ప్రజల సిద్ధపడుతున్నారు. ఇప్పటికే నూతన వస్త్రాలు, బంగారు ఆభరణాలు కొనుగోళ్లు చేశారు. సంక్రాంతి పర్వదినావారంలో భాగంగా వంటలను సిద్ధం చేసుకుంటున్నారు. జిల్లాలోని అన్ని ముఖ్య దేవాలయాల్లో నేడు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీలు ఏర్పాట్లు చేశాయి. ఆ మరుసటి రోజు వచ్చే కనుమ కోసం పెద్ద ఎత్తున నాటు కోళ్లతో పాటు పల్లెల్లో సంయుక్తంగా మేకపోతులను కొనుగోలు చేశారు. కనుమ రోజు మాంసాహారాలు భుజిస్తారు కాబట్టి ఆ రోజు విధు భోజనాలకు ఏర్పాట్లు సాగుతున్నాయి.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



ప్రజాపక్షం/నేలకొండపల్లి : ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాము చదువులమ్మ తల్లి నీడలో... అంటూ 2009 2010 టెన్త్ బ్యాచ్ చెందిన కామంచికాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం కలుసుకొని ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. వివిధ రంగాలలో స్థిరపడిన వారంతా ఒకేచోటకు చేరుకుని ఆప్యాయంగా పలకరించుకున్నారు. అలనాటి జ్ఞాపకాలను, తీపి గుర్తులను నెమరవేసుకుంటు రోజంతా ఆనందంగా గడిపారు. అలాగే తమకు విద్యనేర్పిన గురువులను సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వర్లు, రవి, వీరయ్య, విద్యార్థులు ఉసికల రవి, జంగల శరత్, గుండ్ల భరత్, ప్రవీణ్, వినయ్, జగదీష్, ఉపేందర్, వెంకట కృష్ణ, ప్రవీణ్, మాధవి, ఆశ, మానస, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మగుడిలో వైభవంగా చండీ హోమం



ప్రజాపక్షం/పాల్వంచ టౌన్: పౌర్ణమిని పురస్కరించుకొని కేశవాపురంజగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము(పెద్దమ్మగుడి) నందు చండీ హోమం సోమవారం దేవస్థాన ఆవరణలో గల యాగశాలలో నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో, వేద మంత్రాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహమును దేవాలయం నుండి యాగశాలకు తీసుకొని వచ్చి, మండపారాధన, గణపతి పూజలు జరిపి అనంతరం చండీ హోమం, చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ హోమంలో 16 మంది దంపతుల ఒక్కొక్కరు రూ 2516 రుసుము చెల్లించి చండీహోమంలో పాల్గొన్నారు. చండీహోమం అనంతరం అర్చకులు, వేద పండితులు చండీ హోమంలో పాల్గొన్న వారికి ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు. అనంతరం చండీహోమం చేసుకున్న, వ్రతంలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి అన్నప్రసాద వితరణ చేశారు.

**అమ్మవారికి వైభవంగా భోగిపండ్లతో అభిషేకం...**

కేశాపురంజగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము(పెద్దమ్మగుడి)లో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్ రజనీకుమార్ ఆదేశాల మేరకు భోగి పండుగను పురస్కరించుకొని అమ్మవారికి భోగిపండ్లు(రేగుపండ్లు, పుష్పాలు)లతో అభిషేకించారు. తొలుత అర్చకులు, సిబ్బంది, భక్తులు భోగిపండ్లతో దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేసిన పిదప అమ్మవారికి భోగిపండ్లు అభిషేకించారు. పూజల అనంతరం భక్తులకు అమ్మవారికి అభిషేకం చేసిన భోగిపండ్లను వితరణ చేశారు.

# లబ్ధిదారుల ఎంపికలో అధికారుల భాగస్వామ్యం తప్పనిసరి



ప్రజాపక్షం/తిరుమలాయపాలెం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలు ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ వస్తుంది ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించి ఈనెల 26న మరో నాలుగు పథకాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాలను అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులు ఎంపిక చేయాలని సూచించగా జిల్లా కలెక్టర్ ముజామిల్ఖాన్ ఆదేశాల మేరకు రుమలాయపాలెం మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఐకెపి, ఐసిడిఎస్, వ్యవసాయ శాఖల అధికారులతో సమావేశం నిర్వస్తున్నట్లు ఎంపీడీవో సిలార్ సాహెబ్ తహసిల్దార్ పి.వి.రామకృష్ణ తెలిపారు. మంగళవారం ఉదయం 9:30 గంటలకు తిరుమలాయపాలెం సమావేశం ప్రారంభం అవుతుందని సమయపాలన పాటించి తప్పనిసరిగా ప్రభుత్వ అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఐకెపి సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది వ్యవసాయ శాఖ ఏఈవోలు హాజరుకావాలని దీనిలో ఈనెల 26న అమలు చేసే నాలుగు పథకాల సంబంధించిన లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. పండుగ పేరుతో ఎవరికి సెలవులు అనువదించబడవని వారు తెలిపారు.

# పుష్ప అంటే సిండికేట్ మెంబర్ కాదు.. రైతన్న..?



-నల్లమల్ల ఫారెస్ట్‌లో కాదు.. మన నేలలో ఎర్రచందనం
-పుష్ప సినిమాతో ఎర్రచందనం విలువను ప్రపంచానికి తెలియజేసిన డైరెక్టర్ సుకుమార్
-తిరుమలాయపాలెం అటవీ ప్రాంతంలో ఎర్రచందనం మొక్కల పెంపకం
-ఎర్రచందనం చెట్లు కోసేందుకు ప్రభుత్వ అనుమతి కోసం ఎదురుచూపు
-ప్రభుత్వం అనుమతితో విక్రయించేందుకు సహకరించాలి : రైతు వీరన్న



ప్రజాపక్షం/తిరుమలాయపాలెం : ప్రపంచ వ్యాప్తంగా ఇటీవల విడుదలైన పుష్ప సినిమా ఎంత ఘనవిజయాన్ని సాధించిందో అందరికీ తెలిసిన విషయమే అంత ఘనవిజయం సాధించడానికి ముఖ్య కారణం దర్శకుడు సుకుమార్, నటీనటులు అల్లు అర్జున్, రష్మిక, సమంత, శ్రీలీల, నటించి అలరించిన పుష్ప సినిమా ప్రపంచ దృష్టిని ఆకర్షించడానికి ముఖ్య కారణం ఎర్రచందనం చెట్ల ప్రాముఖ్యతను వాటి విలువను ప్రపంచవ్యాప్తంగా తెలిసే విధంగా దర్శకుడు సుకుమార్ చూపించారు. ఎర్రచందనం అక్రమ వ్యాపారం రాజకీయ నాయకులు వ్యాపారస్తులు సిండికేట్ గా ఏర్పడి హీరో భార్య కు ఇచ్చిన మాటను నిజం చేసేందుకు ప్రభుత్వాన్ని మార్చేసిన స్టోరీని చూశాం అది సినిమా సినిమాలోనే కాదు అంతర్జాతీయ మార్కెట్లో ఎర్రచందనానికి ఎంతో విలువ ఉందని వాటిని ఎన్నో దేశాలు కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలుసు, ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో రైతు ఎర్రచందనం మొక్కలు నాటి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. మండల పరిధిలోని అజ్మీర్ తండా గ్రామపంచాయతీ రాకాసి తండా కు చెందిన ఓ యువ రైతు బాడిన వీరన్న అతని చిన్న వయసులోనే సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో సుమారు 200 పైగా ఎర్రచందనం, శ్రీ గంధం, మలబార్ వేప, మొక్కలు నాటి సుమారు 15 సంవత్సరాల నుండి వాటి సంరక్షణ తీసుకుంటూ వచ్చాడు. అవి ఇప్పుడు ఏపుగా ఎదిగి కోతకు





సిద్ధంగా ఉన్నాయని వాటిని కోసేందుకు ప్రభుత్వా అనుమతి తీసుకునేందుకు తిరుగుతున్నాడు. వెంటనే అటవీ అధికారులు యువ రైతుకు అనుమతి ఇచ్చి ఎర్రచందనం చెట్లను విక్రయించేందుకు సహకరించాలని ఆయన కోరుతున్నారు. ఎర్రచందనం, శ్రీ గంధం, చెట్ల ద్వారా ఎంతో విలువైన ఔషధాలు తయారవుతాయని మహిళలు వాడే కాస్మోటిక్ లో సుగంధ పరిమళం వెదజల్లే రసాయనాలు ఈ మొక్కల ద్వారా వస్తాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. ఇంతటి విలువ ఉన్న చెట్లు ఇటీవల రాకాసి తండా లో వచ్చిన భారీ వరదలకు ఆకేరు వరద ఉధృతిలో కొంత భాగం చెట్లు దెబ్బతిన్నాయని వెంటనే ప్రభుత్వం అనుమతి ఇచ్చి చెట్లను కోసేందుకు సహకరించాలని అని ప్రభుత్వం అనుమతిస్తే ఎక్కువ విస్తరణలో ఎర్రచందనం మలబార్ వేప శ్రీ గంధం మొక్కలు నాటేందుకు కృషి చేస్తానని రైతు బాడిన వీరన్న తెలిపారు.

## ఖమ్మం ఎఎంసి చైర్మన్‌గా హన్మంతరావు



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఖమ్మం నియోజక వర్గం వి. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన యరగొర్ల హన్మంతరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద మార్కెట్ అయిన ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పదవి బిసి జనరల్‌కు రిజర్వు అయింది. యరగొర్ల హన్మంతరావును చైర్మన్‌గా తల్లాడ రమేష్‌ను వైస్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. బానోత్ రమేష్, రెంట్యాల ప్రసాద్, వడ్లమూడి శైలజ, యనిగండ్ల బాబురావు, షేక్ లతీఫ్, తమ్మిని నాగేశ్వరరావు, అంగడాల నర్సింహారావు, చెరుకూరి సీతారాములు, అంగోత్ చిట్టిబాబు, బానోత్ భీమా నాయక్, మొర్రిమేకల నాగేశ్వరరావు, బోజడ్ల సత్యనారాయణను సభ్యులుగా నియమించగా వి. వెంకటాయపాలెం సహకార సంఘ అధ్యక్షులు ఖమ్మం మార్కెటింగ్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, ఖమ్మం కార్పోరేషన్ చైర్మెన్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్లుగా కొనసాగనున్నారు. హన్మంతరావు ఆది నుంచి తుమ్మల నాగేశ్వరరావు అనుచరునిగా ఉన్నారు. టిడిపి, బిఆర్‌ఎస్, కాంగ్రెస్ ఇలా ఏ పార్టీలో ఉన్నా తుమ్మల నాగేశ్వరరావు అనుచరునిగానే కొనసాగారు. గత ఎన్నికల్లో వెంకటాయపాలెం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. అంతకు ముందు హన్మంతరావు సతీమణి పద్మ రఘునాథపాలెం మండలం వైస్ ఎంపిపిగా పనిచేశారు.

## కోడి పందేల స్థావరాలపై దాడులు

ప్రజాపక్షం/ఖమ్మం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం మెట్లగూడెం వద్ద జరుగుతున్న కోడి పందెలపై పోలీసులు దాడి చేశారు. పెద్ద మొత్తంలో నగదు, సెల్‌ఫోన్లు, కోళ్లను స్వాధీనం చేసుకుని ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం కోడి పందెల నిర్వహణపై తీవ్ర ఆంక్షలు విధించిన నేపథ్యంలో కోడి పందెలు నిర్వహించే వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. పోలీసులు జరిపిన దాడిలో రూ. 60వేల నగదు, 18 కోళ్లు, ఎనిమిది సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

## ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

-బొర్రా రాజశేఖర్



ప్రజాపక్షం/వైరా: తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొర్రా రాజశేఖర్ మాట్లాడుతూ ప్రజలు సంతోషంగా సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని ఈ సంక్రాంతి పండుగ ప్రతిఒక్కరి కుటుంబాల్లో నూతన ఉత్తేజాన్ని నింపాలని బొర్రా రాజశేఖర్ అన్నారు.

## వ్యవసాయ ఉత్పత్తులకు సి2 ప్లస్ 50శాతం మద్దతు ధర నిర్ణయించాలి

ప్రజాపక్షం/వైరా: రైతు నేత జగ్జిత్‌సింగ్ దల్లేవాల్‌కు మద్దతుగా సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు సంక్రాంతి భోగి మంటల్లో నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం సోమవారం వైరా సుందర య్యనగర్ బ్రాహ్మణపల్లిలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పట్టణ నాయకులు పైడిపల్లి సాంబశివ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మూలంగా వ్యవసాయం చేస్తున్న రైతులు సంక్షోభంలో ఉన్నారని అన్నారు. స్వామినాథన్ కమీషన్ సిఫార్సుల ప్రకారం వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర సి2 ప్లస్ 50% సమగ్ర ఉత్పత్తి ఖర్చుకు అదనంగా 50% కలిపి నిర్ణయం చేసి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. నూతన వ్యవసాయ మార్కెట్ విధానం వ్యతిరేకిస్తూ గిట్టుబాటు ధరలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ 49 రోజులు నుంచి నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జిత్‌సింగ్ దల్లేవాల్ ప్రాణాలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ప్రైవేటు వ్యవసాయ మార్కెట్ విధాన పత్రంలో అనుమతి ఇవ్వడం ప్రభుత్వ కొనుగోలు వ్యవస్థను నాశనంచేయుటకు దారితీస్తుందని అన్నారు. రైతులు ఐక్యంగా నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం రద్దు కోసం



పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు, మాజీ ఎంపిపి బొంతు సమత, కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు యనమద్ది రామకృష్ణ, తోట నాగేశ్వరరావు, రుద్రాక్షల నరసింహాచారి, వడ్లమూడి మధు, తోట కృష్ణవేణి, మల్లెంపాటి ప్రసాద్, మాదపాటి రాజేష్, అమరనేని కృష్ణ, షేక్ పాషా, పైడిపల్లి నాగేశ్వరరావు, కొంగర సుధాకర్, దేవభక్తిని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ ప్రజల కుటుంబాల్లో సంతోషాన్ని నింపాలి

-పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు



ప్రజాపక్షం/వైరా: సంక్రాంతి పండుగ ప్రతిఒక్కరి కుటుంబాల్లో సంతోషాన్ని నింపాలని టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు అన్నారు. ఈ సందర్భంగా కట్ల రంగారావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని, ఈ సంక్రాంతి పండుగ మీ కుటుంబాల్లో నూతన ఉత్తేజాన్ని నింపాలని అన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు : మాదినేని సునీత



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ ప్రజలకు అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మీడియా మిత్రులకు కార్మికులకు స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులకు ప్రతిఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని వైరా మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత తెలిపారు. ఈ సంక్రాంతి పండుగ ప్రతిఒక్క కుటుంబంలో సంతోషం నింపాలని ఆమె కోరారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలి

ప్రజాపక్షం/వైరా: ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మున్సిపాలిటీ పరిధిలో పేదలకు వర్తింపజేయాలని, పేదలందరికి జాబ్‌కార్డులు ఇచ్చి రూ.12వేలు ఇవ్వాలని సిపిఎం వైరా డివిజన్‌కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్‌చేశారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని రేచర్ల బజార్ నందు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ స్థానిక సమస్యలను తెలుసుకుంటూ ఇంటింటికి సిపిఎం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఎం పార్టీని ఆదరించాలని, భవిష్యత్ పోరాటాలు సహకరించాలని, సమిష్టిగా పోరాడితేనే ప్రజలు సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తించకపోతే మున్సిపాలిటీ పరిధిలోని నాలుగు వేల పేద కుటుంబాలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మున్సిపాలిటీలోని పేదలందరికి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా



పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల మోహన్‌రావు, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, గుమ్మా నర్సింహారావు, మాదపాటి మల్లికార్జున్, మాదపాటి వెంకటి, అమరనేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సంతోషంగా సంక్రాంతి జరుపుకోవాలి : సైదులు



ప్రజాపక్షం/వైరా: ప్రతిఒక్కరూ సంక్రాంతిని సంతోషంగా జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు ఫణితి సైదులు అన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ ప్రజలకు ఫణితి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు : జైపాల్



ప్రజాపక్షం/వైరా: ప్రజలందరూ సంక్రాంతి శుభాకాంక్షలు పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ప్రతిఒక్కరికి పేరుపేరునా సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నానని వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ అన్నారు. ఈ సంక్రాంతి పండుగ ప్రతిఒక్క కుటుంబంలో సంతోషం నింపాలని ఆయన కోరారు.